క్లుప్తంగా

జగనన్న సురక్ష షెడ్యూల్ ఇలా

ఉండి: ప్రజలెవ్వరికీ సంక్షేమ లబ్ది దూరం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం 27 వరకూ కొనసాగుతుందని ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు శనివారం తెలిపారు. శనివారం మండలంలోని పాందువ్వ, కలిగొట్ల గ్రామాల్లో పూర్తికాగా 4న కోలమూరు, ఉప్పులూరు, 6న చిలుకూరు, పాములపర్రు, 11న మహదేవపట్నం -1,2లోను, 13న ఉణుదుర్రు, ఎన్నార్పీ అగ్రహారం, 15న యండగండి-1,-2లో, 18న వాంద్రం, పెదపుల్లేరు, 20న కలిసిపూడి, అర్తమూరు, 22న చెరుకువాడ, ఉండి-1, 25న ఉండి-2,-3లోనూ 27న చివరిగా ఉండి-4 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

కాళ్లలో

కాళ్ల: జగనన్న సురక్ష గ్రామ సభల షెడ్యూల్‌ను శనివారం ఎంపీడీఓ జి.స్వాతి ప్రకటించారు. 4న పెదఅమీరం – 1, కాళ్ళ – 1, 6న పెదఅమీరం – 2, కాళ్ళ – 2, 8న కోపల్లె, దొడ్డనపూడి 1, 11న వేంపాడు, దొడ్డనపూడి 2, 13న సీసలి, జువ్వలపాలెం, 15న బొండాడ, ఏలూరుపాడు 1, 18న బొండాడపేట, ఏలూరుపాడు 2, 20న ఎల్ఎన్ పురం, ప్రాతాళ్ళమెరక, 22న మాలవానితిప్ప, కలవపూడి, జూలై 25న కోలనపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ఆదర్శప్రాయుడు విప్లవవీరుడు అల్లూరి



జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజును యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ భద్రతకు కృషి చేయాలని క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు కోరారు. అల్లూరి 126వ జయంతోత్సవాలను పురస్కరించుకుని శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ సహకారంతో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదిత్య స్కూల్ విద్యార్థులతో 400 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనపై అలుపెరగని పోరాటం సాగించి దేశం కోసం అమరులైన సీతారామరాజు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ ఈ నెల 4న ఉదయం 9 గంటలకు భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో అల్లూరి జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి చైర్మన్, జెడ్పీ చైర్మన్ తదితర ప్రముఖులు హాజరుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా 400 బైక్‌లతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సరిపిడకల రామారావు, బేతు కృష్ణారావు, కుక్కల బాల, అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఆదిత్య కృష్ణంరాజు, ఎం.సూర్యనారాయణరాజు, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, జనపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

4న న్యాయవాదుల నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

సాక్షి, భీమవరం: తమ సమస్యల పరిష్కారం కోసం భార్యత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఈనెల 4న నిరసన వ్యక్తం చేయనున్నట్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు తెలిపారు. పట్టణంలో శనివారం నిర్వహించిన ఐఏఎల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యాయవాదులకు డెత్ బెనిఫిట్స్ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, న్యాయవాదుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి, రూ.30 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. సమావేశంలో వైవీ ఆనంద్, నాగబాబు, రాఘవేంద్ర, వీరవల్లి శ్రీను, వీరవల్లి బాబ్జి, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లింపులో విఫలం

సాక్షి, భీమవరం: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయిన తర్వాత పరిహారం చెల్లించడంలో అధికారులు విఫలమవుతున్నారని మాలమహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఆరోపించారు. స్థానిక మెంటేవారి తోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 సంవత్సరంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో భీమవరం మండలానికి చెందిన నల్లి కాంతారావు అనే వ్యక్తికి నేటికీ పరిహారం అందలేదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నేతల సువర్ణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలాటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన సీఎం జగన్ ఘనత

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం 25వ వార్డులో లబ్ధిదారులకు సర్టిఫికేట్లు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్



జగనన్న సురక్ష క్యాంపులో సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశం చౌక్): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం 25 వార్డు సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో ఆయన పాల్గొన్ని లబ్ధిదారులకు వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే మాటను జగన్‌మోహరెడ్డి నేరవేరుస్తున్నట్టు చెప్పారు. పథకాలు అందుకొలేని వారిని గుర్తించి వారికీ పథకాలు వర్తింపజేసేందుకే తాజాగా జగనన్న సురక్ష అమలు చేస్తున్నట్టు తెలిపారు. 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా ప్రజల ఇంటి వద్దే అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్ కమిషనర్ టి.సుధాకర్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, సచివాలయ కన్వీనర్లు విపర్తి సత్యవేణి, పోతుల జక్రయ్య, కండిపల్లి గురున్నాథ్, నాయకులు జట్ల రాంబాబు, జట్టు సాయి, కరోకు పోతురాజు, బొగ్గు జయరామ్, పత్తివాడ రాజేంద్ర, కట్టా మధు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, ప్రత్యేక టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోండి

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి కోరారు. భీమవరం ఒకటవ వార్డు సచివాలయంలో ఏర్పాటుచేసిన క్యాంపును ఆమె పరిశీలించారు. క్యాంపు తీరు, పత్రాలు జారీ, పథకాలు కోసం దరఖాస్తులు తదితర వాటిపై ఆరా తీశారు. గతంలో సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఇప్పుడా పరిస్థితి లేదని, ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వలంటీర్లను పంపించి ఏ కుటుంబం ఏ సర్టిఫికెట్ కావాలో వెంటనే అందిస్తున్నారని కలెక్టర్ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నెలరోజుల పాటు జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. జగనన్న మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ క్యాంపులో 128 వివిధ ధ్రువపత్రాలను అందించామన్నారు. కార్యక్రమంలో ఏసీపీ పి.గౌరు, డీటీ విద్యాపతి, మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

భీమవరం అర్బన్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం తాడేరు, యనమదుర్రు గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. తాడేరులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన నాలుగేళ్లలోనే 98.5 శాతంపైగా హామీలను నెరవేర్చి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని చెప్పారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నట్టు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించామన్నారు. తాజాగా జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. ఆర్డీఓ దాసిరాజు మాట్లాడుతూ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాడేరు గ్రామంలో 459 మంది దరఖాస్తు చేసుకోగా 427 మందికి సర్టిఫికేట్లు, యనమదుర్రు గ్రామంలో 372 దరఖాస్తులకు 328 సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, జిల్లా ఎంపీపీల చాంబర్ అధ్యక్షుడు పేరిచర్ల విజయ నర్సింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, సిరిగినీడి ప్రసాద్, బేతపూడి లోకేష్, ఇంజమూరి శ్యాంబాబు, మల్లంపల్లి జోబాబు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు బద్ధా శాంతారామ్, చందు నాని, బూరబత్తుల వెంకట సుబ్బారావు, కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలోనే ధ్రువపత్రాల జారీ

వీరవాసరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో సేవల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే ధ్రువపత్రాలను జారీ చేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శనివారం వీరవాసరం మండలం తోకలపూడి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపునకు జిల్లా కలెక్టరు హాజరయ్యారు. చిన్నపిల్లల ఆధార్ నమోదు కేంద్రాన్ని, హెల్ప్ డెస్క్, వైద్య శిబిరం, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కాంపెయిన్ నిర్వహణ, టోకెన్లు జారీపై వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 135 ధ్రువపత్రాలకు ఇప్పటివరకు 125 ప్రజలకు అందజేశామని, మిగిలిన 10 మంది ఇంటికి కబురుపంపామని ఎంపీడీఓ కలెక్టరుకు వివరించారు. మహిళలు తాము పొందుతోన్న సేవలను కలెక్టరుకు వివరించారు. ఈ కాంప్ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అర్హులందరికీ న్యాయం చేయాలని, జగనన్న సురక్ష పథకానికి మంచి పేరు తేవాలని కలెక్టరు ప్రశాంతి సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఐసీడీఎస్ అధికారి బి.సుజాతారాణి, తహసీల్దారు ఎం.సుందరరాజు, ఎంపీడీఓ కె.జ్యోతి, సర్పంచ్ వీరవల్లి శ్రీనివాసరావు, గొలగాని సత్యనారాయణ, వన్నెంరెడ్డి సుబ్రహ్మణ్యం, వివిధ శాఖలు అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వీరవాసరం:

వీరవాసరం: మండలంలోని తోకలపూడి, చింతలకోటి గరువు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. తోకలపూడిలో 148 మందికి, చింతలకోటి గరువులో 220 వివిధ ధ్రువపత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, తహసీల్దార్ ఎం.సుందరరాజు, ఎంపీడీఓ కె.జ్యోతి, మండల ప్రత్యేక అధికారి బి.సుజాత రాణి, గూడూరు ఓంకారం, వీరవల్లి శ్రీనివాసరావు, దాసరి మహాలక్ష్మి, దాసరి మాణిక్యాలరావు, మానుకొండ ప్రదీప్ కుమార్, గొలగాని సత్యనారాయణ ,గెద్దం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

కాళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో పాటు ప్రజాసమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో కాళ్ళకూరు, జక్కరం గ్రామాల్లో జక్కరం గ్రామ సర్పంచ్ కూచిపూడి పద్మావతి, కాళ్లకూరు సర్పంచ్ నడింపల్లి ప్రదీప్ అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో స్వాతి, వైఎస్సార్ సీపీ నాయకులు దండు కృష్ణంరాజు, వేగేశ్న విజయరామరాజు, అద్దాల నాగరాజు, కూచిపూడి లక్ష్మీపతి రాజు,వేగేశ్న సూర్యనారాయణ రాజు, గంట ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

ఉండి: ప్రభుత్వం సూచించిన ధ్రువపత్రాల్లో ప్రజలు కోరిన వాటిని వెంటనే వారికి అందించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం ఉండి మండలం కలిగొట్ల జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ఆకస్మికంగా కలెక్టర్ పాల్గొన్నారు. తొలిరోజు ప్రారంభ కార్యక్రమంలో 350 వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించడం పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఆయా పథకాలు అమలు చేయడం, వారికి కావాల్సిన విధంగా ధృవపత్రాలు అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు సెంటర్, హెల్ప్‌డెస్క్, ప్రథమ చికిత్స కేంద్రాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎం.రవికుమార్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు, ఎంపీడీఓ ఏవీ అప్పారావు, సర్పంచ్ యామిని ప్రియాంక పాల్గొన్నారు. అలాగే కలిగొట్లలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆర్డీఓ దాసి రాజు పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు రామకృష్ణ, సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: ప్రభుత్వ పథకాలన్నీ నూరు శాతం అర్హులైన లబ్ధిదారులందరికీ జగనన్న సురక్ష పథకం నెలరోజుల పాటు అందిస్తామని డీఎల్‌డీఓ కేసీహెచ్ అప్పారావు, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణలు అన్నారు. మండలంలోని వేంద్ర, కొండేపూడి గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు కడలి నాగేశ్వరి, చింతపల్లి వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ బొక్కా రాంబాబు, ఎంపీడీఓ నూకల మురళి గంగాధర్ రావు, తహసీల్దార్ షేక్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి పోలయ్య పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పథకాలు

ఆకివీడు: మీ తలుపు తట్టి, మీ అర్హతకు తగ్గ ప్రభుత్వ పథకం మంజూరు చేసేందుకు కావాల్సిన ధ్రువపత్రాల్ని అందజేస్తూ, పథకం పొందేందుకు అర్హుడుగా గుర్తిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలోనే సాధ్యమైందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని పెదకాపవరం, సిద్ధాపురం గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష గ్రామ సభల్లో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. పెదకాపవరం గ్రామంలో 249 ధ్రువీకరణ పత్రాలు, సిద్ధాపురం గ్రామంలో 226 ధ్రువీకరణ పత్రాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కందుల వాణి, జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ పుప్పాల పండు, జి.ధనరాజు, పాతపాటి శ్రీనివాస రాజు, కఠారి రాము, కేశవ, ఇందుకూరి నారాయణ రాజు, జంపన సత్యనారాయణరాజు, సర్పంచ్‌లు ఊసల బేబీ స్నేతు, చిట్టిబాబు పాల్గొన్నారు.



తాడేరు గ్రామంలో లబ్ధిదారులకు సర్టిఫికేట్లు అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



జక్కరంలో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న పీవీఎల్



సిద్ధాపురంలో 1-బీ ఫారాన్ని రైతులకు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

జగనన్న సురక్ష పేదలకు వరం



13వ వార్డులో లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న నాయికులు

సాక్షి, భీమవరం: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య అన్నారు. శనివారం ఉదయం స్థానిక 13వ వార్డులో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో భోగయ్య మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో నెల రోజులపాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏఎస్ రాజు, గూడూరి ఉమాబాల, ఏలూరి సాయి, పి.త్రినాథ్‌రావు, గంటా సుందర్‌కుమార్, కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



చినకాపవరం వృద్ధుడికి సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుతున్న పని చేసే ప్రభుత్వం కావాలా? ప్రజల్ని దోచుకునే దగా కోరు ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకునే రోజులు ఆసన్నమవుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని చినకాపవరం గ్రామంలోనూ, శివారు గ్రామమైన రామయ్యగూడెంలోనూ శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ గడపగడపకూ సంక్షేమ పథకం అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అర్హులై ఉండి పథకం పొందలేని వ్యక్తుల్ని ఇంటింటికీ వెళ్లి వెతకమని వలంటీర్లను పంపడం, సీఎం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వాలు చేయని పనుల్ని , సంక్షేమ పథకాల్ని అమలుజేయడం వల్లే పేదలు మధ్యతరగతి ప్రజలుగానూ, మధ్యతరగతి ప్రజలు మరింత ఉన్నతంగా ఆర్థిక స్థితికి ఎదిగారని పీవీఎల్ అన్నారు. చినకాపవరం గ్రామంలో అక్కడక్కడా డ్రెయినేజీ, రోడ్లు, మంచినీరు, తదితర సమస్యల్ని పీవీఎల్ దృష్టికి తీసుకువచ్చారు. బీసీ కాలనీలో డ్రెయినేజీని త్వరలో నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, జేసీసీ మండల కన్వీనర్ పుప్పాల పండు, జి.ధనరాజు, మోరా జ్యోతి, సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మీ అన్నవరం, ఎండీ జక్కీ, అల్లూరి తమ్మిరాజు, నందమూరి సత్యవతి, కత్తుల శ్రీను, పోలిశెట్టి కనక దుర్గ, నాతిరెడ్డి సుబ్బారావు, వానపల్లి సాయి, ఏలియ్య, పాతగొలుసు ఆమోసు, మేరుగ దీనమనస్సు, సాకా శేఖర్, గొల్లవరపు రమేష్, జవ్వాది సుబ్బారావు, బచ్చు అచ్చారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

భీమవరం అర్బన్: తాడేరు సబ్‌స్టేషన్ నుంచి పెదగరువు సబ్‌స్టేషన్‌కు వెళ్లే 33 కేవీ లైన్ల మరమ్మతుల నిమిత్తం పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. తాడేరు ఇండస్ట్రీయల్ లైన్, తాడేరు, యమునాపల్లి, కొత్రపాడు, బేతపూడి, కరుకువాడ, పెదగరువు, చినగరువు, రాజుల గరువు, వెంప, శ్రీరామపురం, తుందుర్రు, జొన్నలగరువు గ్రామాలు, వీరవాసరం మండలం దూసనపూడి, మత్స్యపురిపాలెం, కమతాలపల్లి, బాలేపల్లి గ్రామాలు, తుందుర్రు గోదావరి ఆక్వా ఫుడ్ పార్కుకు ఉదయం 6.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

డీఎన్నార్ విద్యార్థులకు ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: డీఎన్నార్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు 60 మంది ఎంఎస్ఎన్ ల్యాబ్స్ హైదరాబాద్ ఫార్మాస్యూటికల్ అనే సంస్థలో ఉద్యోగాలు పొందారని కళాశాల వైస్ ప్రెసిడెంట్ గోకరాజు పాండురంగరాజు శనివారం విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో కె.శివరామరాజు, బీఎస్ శాంత కుమారి, పి.రామకృష్ణంరాజు, ఎ.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలు పటిష్టం చేయాలి

కాళ్ల: గ్రామాల్లో శాంతిభద్రతలు పటిష్ట పరచాలని దానికి అనుగుణంగా పని చేయాలని జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్ సూచించారు. కాళ్ల పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను, స్టేషన్‌ను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని మహిళ పోలీసులతో చర్చించారు. భీమవరం డీఎస్పీ బి.శ్రీనాథ్, రూరల్ సీఐ ఎం.గీతారామకృష్ణ, ఎస్సై ఏజీఎస్ మూ పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

వల్లభనేని నాగారాజ్యలు, తండ్రి : (లేటు) బ్రహ్మం, డోర్ నెం.4-152, సీసలి, కాళ్ళ మండలం, పశ్చిమగోదావరి జిల్లా. [illegible] దస్తావేజు నెం.28/2009కు, తేది.06-01-2009 గలది, [illegible] 26-06-2023 [illegible]

ఘనంగా డాక్టర్స్ డే



డాక్టర్ సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం



ఆకివీడులో విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: స్థానిక డాక్టర్ సీఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో డాక్టర్స్ డేని శనివారం ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల, శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ పిల్లల వైద్యుడు, సీఎస్ఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ చీడే సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, జాయింట్ సెక్రెటరీ వడుపు గోపి, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సకుమళ్ల సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ సలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో...

ఉండి: వైద్యులు ప్రాణదాతలు వారి సేవలు ఎనలేనివని ఉండి లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మీ, కన్నెగంటి రూత్‌కళ అన్నారు .నేషనల్ డాక్టర్స్‌డేను మండలంలోని యండగండి, ఉండి పీహెచ్‌సీల్లో ఘనంగా నిర్వహించారు. యండగండిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో,ఉండిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యులు డి.బెన్నీసామ్యూల్, పి.ధర్మతేజ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ పరిపాలనా అధికారి రుద్రరాజు నరసరాజు, క్లబ్ ఉపాధ్యక్షుడు సత్తి బ్రహ్మారెడ్డి గాదిరాజు రంగరాజు,కాగిత మహంకాళి పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: మన కంటికి కనిపించని దేవుళ్లు పరమాత్ముడు అయితే కనిపించే దేవుడు పునర్జన్మ ను ఇచ్చే దేవుళ్ళు వైద్యులేనని వాకర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గుంటూరు రామరాజు, డీఎన్ఆర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, కార్యదర్శి కృష్ణంరాజు అన్నారు. పాలకోడేరు లోని కోపరేటివ్ జూనియర్ కళాశాలలో డాక్టర్స్ డే ని పురస్కరించుకొని పాలకోడేరు వాకర్ అసోసియేషన్ , కళాశాల సిబ్బంది విద్యార్థులు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షతన , పాలకోడేరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ రంగం నాయుడు, డాక్టర్ స్వర్ణ నిరంజని, డాక్టర్ హసీత ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఐకే రాజు, గాలి రాజు నాగరాజు, సీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

ఆకివీడు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాల్ని పలువురు అధిరోహించారని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎంవీ సూర్యనారాయణరాజు(ఎమ్వీఎస్) చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం ఐఎంఏ హాలులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను సత్కరించారు. స్థానిక జెడ్పీ స్కూల్, బాలికోన్నత పాఠశాల, సిద్ధాపురం జెడ్పీ స్కూల్, చినకాపవరం జెడ్పీ స్కూల్ ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థులు నలుగురికి ఒకొక్కరికి రూ. 10 వేల నగదు అందజేశారు. అదే విధంగా నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన నితిన్ వర్మ, ప్రభు కిరణ్, రిషి కాంత్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు కె.మహేష్ వర్మ, పీ.బీ.ప్రతాప్‌కుమార్, గంగాధర్, నవీన్, కిరణ్, కవిత, పద్మావతి, బిలాల్, ఏఎస్ రాజు, మాదవి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు. వైద్యులు దేవునితో సమానమని, సృష్టిలో ప్రాణం నిలబెట్టే మరో దేవుడు డాక్టర్ అని ప్రిన్సిపాల్ కె.సుజాత అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ బీసీ రాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పీబీ.ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ బీసీ రాయ్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.